## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:82 | గురువారం అక్టోబరు 16 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చరిత్ర సృష్టించిన ఏపీ



- »అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ విశాఖకు
- »చంద్రబాబు నాయుడుతోనే చరిత్ర తిరిగి రాయడం సాధ్యం : నారా లోకేష్
- »మైక్రోసాఫ్ట్ లా హైదరాబాద్ రూపురేఖలు మార్చినట్లు, గూగుల్ విశాఖను మారుస్తుంది
- »పెట్టుబడితో 1.08 లక్షల మందికి ఉద్యోగాలు, 48 వేల కోట్ల ఆర్థిక ప్రభావం
- »స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే గూగుల్ ఆంధ్రకు వచ్చింది: మంత్రి లోకేష్
- »వైసీపీ ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యానికి, యువత భవిష్యత్తుకు హానికరం: తీవ్ర విమర్శ
- »మంచి కంపెనీలను చెప్పండి, క్రెడిట్ మీదే- ఎగ్జిక్యూషన్ మాది : ప్రతిపక్షానికి ఓపెన్ ఆఫర్
- »ప్రాంతీయ విద్వేషాలు, కులాల చిచ్చు పెట్టేవారిని ప్రభుత్వం వదిలిపెట్టదు

చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరిగి రాయాలన్నా అది కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2014-19 మధ్య ఆటోమోటివ్ రంగంలో ఇండియాస్ లార్జెస్ట్ ఎఫ్‌డీఐ అయిన కియా పెట్టుబడి పెట్టడాన్ని గుర్తు చేశారు. గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్, అమెరికా (యూఎస్) వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడి పెడుతుందని తెలిపారు. అనేక దేశాలు, రాష్ట్రాలను ఇవాల్యువేట్ చేసిన తర్వాత, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఆంధ్రరాష్ట్రానికి వచ్చారని తెలిపారు.ఇది కేవలం ఆంధ్రరాష్ట్ర గెలుపు కాదు, భారతదేశం గెలిచిందని ఆయన తెలిపారు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చినట్లు,

మిగతాది 2లో



# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- » కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- » రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ది లేదు
- » పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- » బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- » కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్15 :**
బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ–ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు

మిగతాద్ది 2 లో



## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

**హైదరాబాద్:**
తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా–పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు.



## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

– ఖరారు చేసిన బిజెపి అదిష్టానం

**హైదరాబాద్,అక్టోబర్15 :**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఇంక కేసీఆర్ ఫొటో ఎందుకు?..: కవిత

**హైదరాబాద్:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ప్రజల్లోకి వెళ్తూ నాలుగు నెలలపాటు యాత్ర చేపడుతున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు నెలల యాత్రతో తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఉద్యమకారులు,అమరవీరుల త్యాగాలకు అర్థం ఉండాలంటే సామాజిక తెలంగాణ రావాలి. అందుకే యాత్రను చేస్తున్నాం. అయితే ఈ యాత్రలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



2లో



2లో..

## పదేళ్ల అభివృద్ధికి..రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

- » జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్ లో పాల్గొన్న కెటిఆర్
- » జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్15:**
జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు.



02

## రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

– 4 పార్కులకు విముక్తి కలిగించినట్లు వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్15 :**
హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బద్వేల్–ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లో కబ్జాకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది.



2లో..

## సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

**మునిపల్లి:**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు.

## నేటి ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

– ప్రత్యేక విమానంలో నేరుగా కర్నూలుకు చేరిక



**అమరావతి,అక్టోబర్15 :**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది.

02

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు దుర్మరణం

**హైదరాబాద్:**
కామారెడ్డి జిల్లా ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది.




## పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

- » మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా
- » చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాల్సిందే
- » కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- » మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్,అక్టోబర్15 :**
భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు.



మిగతాది 2లో



2 లో

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,అక్టోబర్15 :**
మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# పదేళ్ల అభివృద్ధికి..రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు.ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నాన్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువబోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు.బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు.

'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కళ్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

# నేటి ప్రధాని పర్యటన సెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

అధికారిక సమాచారం ప్రకారం.. ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# చరిత్ర సృష్టించిన ఏపీ

మొదటిపేజీ తరువాయి

ఈ పెట్టుబడి విశాఖపట్నం రూపురేఖలు మార్చబోతుందని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడి వల్ల 25 రెట్ల (25 టైమ్స్) మల్టిప్లయర్ ఎఫెక్ట్ ఉంటుందని, అలాంటి ఎకనామిక్ యాక్టివిటీ విశాఖపట్నంలోనే గూగుల్ చేయబోతుందని తెలిపారు. తమ అంచనా ప్రకారం, సుమారు 1 లక్ష 8 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించగలుగుతామని, స్థానిక ఆర్థిక వ్యవస్థపై 5 సంవత్సరాలలో సుమారు 48 వేల కోట్ల ప్రభావం ఉంటుందని తెలిపారు.

తాను సెప్టెంబర్ 2024లోనే గూగుల్ ప్రతినిధులను విశాఖపట్నంలో కలిసి, డేటా సెంటర్ రానున్న స్థలాన్ని చూపించడం జరిగిందని లోకేష్ తెలిపారు. నెల తర్వాత యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ లీడర్‌షిప్‌ను కలిశానని, నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిశారని తెలిపారు.

## వైసీపీపై విమర్శలు, ఓపెన్ ఆఫర్

పెట్టుబడుల విషయంలో వైకాపా నాయకులకు, వారి కార్యకర్తలకు క్లారిటీ లేదని ఆయన విమర్శించారు. వైకాపా అనే పార్టీ ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యానికి, యువత భవిష్యత్తు పైన చాలా ప్రమాదకరమని తెలిపారు. తాను ఓపెన్ ఆఫర్ ఇస్తున్నానని, మీకు తెలిసిన పరిశ్రమలు ఏమైనా ఉంటే చెప్పండి, క్రెడిట్ మీరు తీసుకోండి, దాన్ని ఎగ్జిక్యూట్ చేసే క్రెడిట్ నేను తీసుకుంటానని తెలిపారు. దీనివల్ల ఆంధ్ర రాష్ట్రం, నిరుద్యోగ యువకులు గెలుస్తారని, కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రాంతీయ విద్వేషాలు, కులాల మధ్య చిచ్చు పెట్టడం, ఏదో స్కాం జరుగుతుందని చిత్రీకరించి రాష్ట్రాన్ని తప్పుదారి పట్టిస్తే ముఖ్యమంత్రి గారు ఎవరు వదిలిపెట్టరని లోకేష్ హెచ్చరించారు.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

మొదటిపేజీ తరువాయి

పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బ్జడెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ఎ÷–లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా **పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.**

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి

ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించనున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి

19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 హుడా అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. ఈ క్రమంలో బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్‌లు, రూమ్‌లను తొలగించారు. అనంతరం ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

మొదటిపేజీ తరువాయి

మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈమేరకు కంకోల్ టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. రెండు వాహనాల్లో తరలిస్తున్న 260 కిలోల గంజాయి పొట్లాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పారిపోయేందుకు యత్నించగా.. నలుగురిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.1.30 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి

రాంగ్ రూట్‌లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు.పోలీసుల వివరాల మేరకు.. బుధవారం (అక్టోబర్ 15) బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామం వద్ద ప్రయాణిస్తున్న స్కూటీని రాంగ్ రూట్‌లో వచ్చిన ఓ టిప్పర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ఘటన స్థలంలో మృతి చెందారు. గాయపడిన మరో ఇద్దరిని అత్యవసర చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో మరో ఇద్దరు మరణించినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఒక చిన్నారి ఉన్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నలుగురు మరణానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# ఇంక కేసీఆర్ ఫొటో ఎందుకు?..: కవిత

మొదటిపేజీ తరువాయి

ఫొటో ఉండబోదు అని అన్నారామె. అయితే..

ఇది కేసీఆర్‌ను అగౌరవపరిచే ఉద్దేశం ఎంతమాత్రం కాదని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. "కేసీఆర్ లేకుండా తెలంగాణ ఉద్యమం,తెలంగాణ లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే మనస్తత్వం నాకు లేదు. ఆ చెట్టు కింద దుర్మార్గులు ఉన్నారు. నేను నా తొవ్వను వెతుక్కుంటున్నా. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షులుగా ఉన్నారు. అలాంటప్పుడు ఆయన ఫొటోతో ప్రజల్లోకి వెళ్లలేను అని స్పష్టత ఇచ్చారామె.

అక్టోబర్ 25 2025 నుంచి నుంచి ఫిబ్రవరి 13 20206 వరకు నాలుగు నెలల పాటు జాగృతి జనం బాట కార్యక్రమం జరగనుందని కవిత ప్రకటించారు. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ప్రకటన చేస్తూ బీఆర్ఎస్‌ను వీడే సమయంలో కేసీఆర్ ఫొటోతోనే తాము భవిష్యత్ కార్యక్రమాలు చేపడతామంటూ కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

మొదటిపేజీ తరువాయి

ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# బీసీ బంద్ ను జయప్రదం చేయండి..

- ......బిసి జాక్
- బీసీ రిజర్వేషన్ సమన్వయ జాక్ సంఘాల సమావేశం..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

బీసీ రిజర్వేషన్ల సాధన విషయంలో ప్రజలందరూ పాల్గొని ఈనెల 18న జరపతలపెట్టిన బీసీ కోరింది బంద్ ని విజయవంతం చేయాలని బీసీ సంఘాల సమన్వయ జాక్ కోరింది. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వివిధ రాజకీయ పార్టీల బిసి నేతలు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కులాల నేతలు సమన్వయ కర్తలు మెరుగు మధు, మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 18 జరగనున్న తెలంగాణ బిసి బంద్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వక్తలు ఏకగ్రీవ



తీర్మానం చేశారు. జిల్లాలోని వ్యాపార సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు బందుకు సహకరించాలని కోరారు.. కార్యక్రమంలో తమ తమ పార్టీల నుండి పూర్తి సహకారం అందిస్తామని బందులో పాల్గొంటామని బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ టిపిఎస్ పార్టీలను నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిలు పెంట నరసింహ, అధీకం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, పిట్టల బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు బీరు మల్లయ్య, ఏనబోయిన ఆంజనేయులు, సిపిఐ నాయకులు ఏశాల అశోక్, సిపిఎం మాయ కృష్ణ, ప్రైవేట్ డిగ్రీ కళాశాల నాయకులు చిక్కా ప్రభాకర్, దరిపల్లి ప్రవీణ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, మేర సంఘం కీర్తి సత్యనారాయణ, పట్టు సంఘం కుమార్ విక్రమ్, కుమ్మర సంఘం గోపాల్, ముదిరాజ్ సంఘం సాధు విజయకుమార్, వంజరి సంగం కలియా నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాబురావు గొట్టిపాముల, యాదవ సంఘం కనక బాలకృష్ణ, రజక సంఘం సిరికొండ శివ, ఎంబీసీ జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, పేరపు రాములు, ఎరుకల వెంకటేష్ గౌడ్, అశోకా చారి, అమృతం సత్యనారాయణ, మాటూరు బాలేశ్వర్, రామ్మూర్తి, రేఖల ఆనందం, మాటూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం

- మండల వైద్యాధికారి డాక్టర్ దీపికారెడ్డి ఆధ్వర్యంలో

జనసముద్రం న్యూస్ 15 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి మండలం వైద్యసిబ్బంది కలసి గ్రామవాసుల పశు సంపద రక్షణకు విషపూరిత వ్యాధులపై అవగాహన-టీకా ప్రచారం సాగించింది.దామెర గ్రామంలో బుధవారం నిర్వహించిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ దీపికా రెడ్డి ప్రారంభం చేశారు. ఆమె టీకా కార్యక్రమానికి అధికారికంగా దాఖలు చేశారు ఈ టీకాల ద్వారా పశువులలో జ్వరం, నోరు, కాళ్లపై బొబ్బలు మరియు ఇతర తీవ్రమైన సంక్లిష్టతలు రాకుండా చేయగలమని వివరించారు. డాక్టర్ దీపికా మాట్లాడుతూ, గాలికుంటు అంటువ్యాధిని సమయానికి నిరోధించకపోతే పశువుల శారీరక ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది ఆర్థిక నష్టాలు పెరుగుతాయ్ అందుకే నిర్దిష్ట కాలానుగుణంగా టీకాలు వేయించడం అత్యవసరం అన్నది ముఖ్యబిందువుగా వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, గ్రామస్థులు పశు యజమానులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్,జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్.15

మహబూబాబాద్ గూడూరు మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,ఈదులపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు



ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలోని పలు అంశాలను స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించారు. ల్యాబ్, తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్ లలో వారి నైపుణ్యాన్ని తెలుసుకోవాలన్నారు.



ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, పాటశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ (సమాచార హక్కు చట్టం సాధన కమిటి )ల నియామకం..

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 15





హుజురాబాద్ మండలం లో కొత్తగా ఆర్ టి ఐ (సమాచార హక్కు చట్టం సాధన కమిటి)ల నియామకం జరిగింది. తుమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గా గోడిశాల రమేష్,చిన్నపాపయ్య పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు గా తనుగుల అశోక్ ను నియమించడం జరిగింది. ఈ నియామకం పట్ల వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లో భాగం అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు ఎవరికైనా అన్యాయం జరిగినదని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా ఈ సమాచారం హక్కు చట్టం పనిచేస్తుందనీ అన్నారు.మా నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజు,రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి,హుజురాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# కాకతీయ కళాశాలలో సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 15



బుధవారం రోజు కాకతీయ కళాశాల హుజురాబాద్ లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తో విద్యార్థులకుసి పి ఆర్ పై డా. డి ఎం హెచ్ ఓ చందు అలాగే మెడికల్ ఆఫీసర్ తులసీదాసు,మరియు ఆరోగ్య విద్యా నిపుణులు ప్రతాప్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేయడం వలన చాలా మంది ప్రాణాలు కాపాడవచ్చని, తెలిపారు. సి పి ఆర్ గురించి మీరు తెలుసుకొని, దీన్ని మరికొందరికి తెలియజేయడం ద్వారా చాలా మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్లు రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మరియు ప్రకాష్ రెడ్డి , మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

# సిఆర్టి లకు టైం స్కేల్ వర్తింపజేయాలి

- బలాష్టి రమేష్, టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15

మహబూబాబాద్ జిల్లా లో రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఒప్పంద విధానంలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు టైం స్కేల్ వర్తింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల మహబూబాద్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ముత్యాలమ్మ గూడెం, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల రెడ్యాల, సోషల్ వెల్ఫేర్ మహబూబాబాద్, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మహబూబాబాద్ తదితర పాఠశాలలను సందర్శించి ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదుతో పాటు, అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా




అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శాశ్వత ఉపాధ్యాయులు లేక అక్కడ కాంట్రాక్ట్, గెస్ట్ టీచర్లతో బోధన జరుగుతుందని ఇది సరైన విధానం కాదని వెంటనే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకం జరగాలని వారన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో సరియైన వైద్య విధానాన్ని అమలు చేయాలని పిల్లలకు సరియైన పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలని హాస్టల్ సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని రెసిడెన్షియల్ పాఠశాలల్లో బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థులకు శాస్త్రీయ బద్ధమైన సమయసారిని అమలు చేసి విద్యార్థులలోనున్న మానసిక ఒత్తిడిని తగ్గించి ఆత్మహత్యలు జరగకుండా చూడాలని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పర్యవేక్షణ లోపం ఉందని పర్యవేక్షణాధికారులు కనీసం నెలకు ఒకసారి అయినా పర్యవేక్షణ జరిపి పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలోని అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు అద్దె భవనాలలో నడుస్తున్నాయని ఇటీవల అద్దె భవనాల యజమానులు వారికి రావలసిన అద్దె సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందేనని అందుకోసమే రెసిడెన్షియల్ పాఠశాలలకు తక్షణమే శాశ్వత భవనాలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలన్నారు. వీటితోపాటు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో పాల్గొనే అవకాశం కల్పించాలని, అక్కడ పనిచేస్తున్న కాంటిన్జెంట్ వర్కర్స్ కు గ్రేడెడ్ వర్కర్స్ తో సమాన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, మండల బాధ్యులు గుగులోత్ సరిరాం, చిందం శ్రీనివాస్, నేలపోగుల దుర్గయ్య, ప్రభాకర్, మధుసూదన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు

జగిత్యాల అక్టోబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ని క్యాంప్ కార్యాలయం లో పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల భర్తీ :-

- జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్.15




మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు ఎం.ఎల్.హెచ్.పి, ఎం.హెచ్.ఎన్, స్టాఫ్ నర్స్, ఎన్.సి.డి స్టాఫ్ నర్స్ పోస్టులను రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం తుది జాబితా లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున కౌన్సిలింగ్ నిర్వహించి, ఎం ఎల్ హెచ్ పి లను ముగ్గురిని, ఎస్ సి డి స్టాఫ్ నర్సులు ఎనిమిది మందిని, ఎంహెచ్ఎస్ స్టాఫ్ నర్స్ ఇద్దరికి, పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా ఎస్.ఎస్. నిరంజన్ నియామకం

జనసముద్రం న్యూస్ 15 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎస్.ఎస్. నిరంజన్‌ను జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు తెలిపారు ఆర్‌టీఐ చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లభించాల్సిన ప్రయోజనాలు అందేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా శివశక్తి, అసూశక్తి రంగాల్లో పనిచేస్తున్న ప్రజల గృహ,



కుటుంబ, సామాజిక సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కమిటీ కృషి చేస్తుందని వెల్లడించారు.తన నియామకంపై ఎస్.ఎస్. నిరంజన్ మాట్లాడుతూ.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ విధానాలను పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను అందించేందుకు నా సంపూర్ణ సేవలను అంకితం చేస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ అధ్యక్షుడు



SAMACHARA HAKKU CHATTAM SADHANA COMMITTEE
(Regd. No. 1094/24)
Office : H.No. 3-359, Sri Dwarakamai Colony, Meerpet, Hyderabad - 500 097. TS.
Email : samacharahakkuchattamsadhana@gmail.com

Dr. Chanti Mudhiraj
Founder & National Chairman
Cell : 7801001004

October 15, 2025

Dear SS NIRANJAN,

I am hereby pleased to appoint you as **President, Hanumakonda District, Hasanparthy Mandal, Samachara Hakku Chattam Sadhana Committee** with immediate effect. **Samachara Hakku Chattam Sadhana Committee** is confident that you will devote your full time and energy to further strengthen the organization and as well as the Samachara Hakku Chattam Sadhana Committee under the able and dynamic leadership of **Dr. Chanti Mudhiraj Sir & Sura Sravanthi Garu & Mallam Venkatesham & Y.Satheesh Garu.**

Dr. CHANTI MUDHIRAJ
Founder & National Chairman
Samachara Hakku Chattam Sadhana Committee

15/10/25
(Dr. Chanti Mudhiraj)
Founder & National Chairman

Shri SS Niranjan,
President

డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ కు ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15) జనసముద్రం న్యూస్



బీనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ బుధవారం రోజున మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మినర్వ కాఫీ షాప్ బ్లూ ఫాక్స్ రెస్టారెంట్ భువనగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాల్సిందే పోరాటం తప్పదు

- **వామపక్ష నేతలు బి విజయసారథి సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని ఐలయ్య డిమాండ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**



మహబూబాబాద్ జిల్లా కేద్రం లో నల్ల చట్టాలు రద్దు చేయాలని మరియు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ నాడు వామపక్ష పార్టీలు చేసిన ఆందోళన లో భాగంగా నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరవడం జరిగింది ఈ సందర్భంగా బి విజయ సారథి సాధుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని అయిలయ్య నువ్వు మాట్లాడుతూ నాడు పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా వామపక్ష ఉద్యమకారులపై కేసులు పెట్టింది అన్నారు నాడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ ఉద్యమం చేస్తే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టించాడన్నారు పోరాటాల ఫలితంగా ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైందన్నారు నల్ల చట్టాలు రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వాపక్ష పార్టీలు ఉద్యమిస్తే రైతులకు మోడీ క్షమాపణ చెప్పాడని ఇది వామపక్షాల విజయమని నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్ష ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కోర్టుకు హాజరైన వారిలో బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి ఆకుల రాజు గుణగంటి రాజన్న పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న చొప్పరి శేఖర్ కుంట ఉపేందర్ సమ్మెట రాజమౌళి మదర్ తండ మాధవి కనకం నాగయ్య శ్రీలత రమాదేవి ఆలకుంట్ల సాయిలు గౌని ఎంకన్న హేమా నాయక్ గుజ్జు దేవేందర్ తదితరులు హాజరయ్యారు

# అక్టోబర్17నా 13 మండలాలలో నిరసన

- **సీజే బిఆర్ గవాయి పైన జరిగిన వాసవిక దాడిని నిరసిస్తూ**

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్టోబర్17 నా ఉన్న13 మండలాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం ఈరోజు వీర్నపల్లి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ పెట్టడం జరిగింది ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ న్యాయమూర్తి పైజరిగిన వాసవికదాడిని ఖండిస్తూ ఈనెల 17న అన్ని మండల కేంద్రాలలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి మండలంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నల్లజండలతోటి తెలిపి తాసిల్దారు గారికి వినతి పత్రం ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది దళితుడైన సీజే గారి మీద జరిగిన దాడి అంటే కచ్చితంగా దేశంలో ఉన్న దళితులందరి మీద జరిగిన దాడిగానే పరిగణించాల్సిందే అంతేకాకుండా అది న్యాయ వ్యవస్థ మీద అలాగే రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే చూడవలసిందే ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు వ్యక్తులైన వారిని ప్రోత్సహించిన శక్తులు ఎవరైనా వారు దళితులందరికీ శత్రువులే అలాగే న్యాయవ్యవస్థను లెక్క చేయని వాళ్ళు రాజ్యాంగం పట్ల ఎలాంటి గౌరవం లేని వాళ్లే ఈ పాసివిక దాడికి పాల్పడడం జరిగింది ఇలాంటివారు వ్యక్తులైన వారి వెనుకున్న వారు బలమైన శక్తి అయినప్పటికీ వారిని మనం ఎదుర్కొని తీరాల్సిందే అదే మన ప్రథమ కర్తవ్యం గా భావించి ముందుకు సాగుదాం అందులో భాగంగానే నిన్న నిరసనలు జిల్లా కేంద్రంలో జరిగాయి ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి మండలంలో జరిగేలా శ్రమిద్దాం మండల కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనలు 200 నుండి మొదలుకొని 500 మంది ప్రజలు పాల్గొనేలా ప్రత్యేక శ్రద్ధ పెడదాం మన జిల్లాకు గౌరవనీయులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగవస్తున్నారు మూడు మండలాలలో ఎక్కడైనా పాల్గొంటాడు అందుకని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఇప్పటినుండి ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో కదిలే విధంగా శ్రమిద్దమని ఇందులో పార్టీలకతీతంగా కులాలకు మతాలకు అతీతంగా అందరూ కచ్చితంగా పాల్గొనాలని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గద్దరాశి బగవంతం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వడ్లూరి రాజాం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పొత్తూరి రాజం మాదిగ కన్నం దేవరాజు మాదిగ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మల్లారపు రాజయ్య మాదిగ బూర్ల పోచయ్య పాలు తదితరులు పాల్గొన్నారు కానాపురం లక్ష్మణ్ మాదిగఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు గద్దరాశి భగవంతం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు.బుధవారం రోజున ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్ భువనగిరిలో జరగగా ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి,రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు.కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు.అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు.గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు ల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు,పోరాటాలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో మండల నాయకురాలు కొండ హైమావతి,అన్నంపట్ల బాలమని తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియం ను నిర్మించరాదు

- **అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల జేఏసీ**

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట అక్టోబర్ 15**




జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని బుధవారం రోజు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కళాశాల ప్రిన్సిపల్ కు పంపడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను ఈరోజు అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగింది దానిపైన పలుమార్లు జమ్మికుంటలో గాని కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వైనం లేదు .కావున ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని తెలియజేయడం జరిగింది. కావున ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేసిన దానికి మేము అంగీకరిస్తాము అలాగే ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ యొక్క స్టేడియం గురించి చర్చిద్దాం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, %వీణ% సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 16**




కూకట్పల్లి ఎల్లమ్మ బండ 124 డివిజన్ పరిధిలో అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తిస్తుంది

- **జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల అక్టోబర్ 15 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల పట్టణ అరవింద్ నగర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణిపేట లో 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఈఓ రాము,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,ఏఈ ధనుంజయ్,పిఆర్ టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు అమర్నాథ్ రెడ్డి,శేఖర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ తిరుపతి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్ లు, నాయకులు,యూత్ నాయకులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల రాములమ్మ మృతి బాధాకరం:-రాజినేని వెంకటేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని టీ. గౌరారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నల్ల రాములు భార్య నల్ల రాములమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ డిండి మండలాధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గౌరారం గ్రామంలో రాములమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆమె ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నల్ల పెద్దయ్య, భయ్యా వెంకటయ్య, వెంగళరావు,బిఆర్ఎస్ డిండి పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,ఎండి రషీద్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాల ఉద్యమంలో ప్రతీ ఒక్కరు భాగ్యస్వాములు కావాలి

- **గురుకుల్ పూర్వ వైభవం వచ్చే విధంగా ముందుకెళ్లాలి**
- **ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.15)**

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ,గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల కళాశాల ను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అక్టోబర్.15 తేదీ నాడు 169వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# కొత్తగా ఎంపికైన డిఎస్పి లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (అక్టోబర్ 15)**



జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ -1 ఫలితాల్లో డిఎస్పి Deputy Superintendent of Police హెూదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ం "పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని" పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాత%శీ%గా ఉంటూ క్రమశిక్షణ తో , సేవాభావం తో ప్రజల కు సేవ చేస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ %వాదీ% ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ , మరియు వారి కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘన స్వాగతం పలికిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీ ఆటోగ్రాఫి శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారి తల్లి గారి దశదిన కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు బ్లూ ఫ్లాక్స్ హోటల్ లో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ గత పది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు నమోదు చేసినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికలలో సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు లాగా గెలిపిస్తామని అన్నారు



కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో పట్టణం స్థాయిలో పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం సమచిత పదవులు కల్పిస్తామని అన్నారు పలు సమస్యలపై కార్యకర్తలు మంత్రిగారు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరించాలని చెప్పడం జరిగింది అలాగే పలు సమస్యలపై లెటర్లు కూడా వ్రాయడం జరిగింది ఇలాంటి సమస్యలున్న కార్యకర్తల కోసం మా ఇంటి డోర్లు ఎల్లప్పుడూ తెరిసి ఉంటాయని ఎప్పుడైనా ఏ సమయంలో అయినా మా ఇంటికి రావొచ్చని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ పిట్టల బాలరాజ్ ఇలియాస్ దాసరి మధు దేవరకొండ నరసింహ చారి మజర్ శిగ నరేష్ గౌడ్ జువ్వగాని శ్రీధర్ బింగి నరేష్ దేవరకొండ నరసింహ చారి చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ శ్రవణ్ రెడ్డి బర్రె నరేష్ పొట్ట శివ సాల్వేరు ఉపేందర్ కాకునూరి మహేందర్ పిట్టల బాలరాజ్ ధర్మశాల చైర్మన్ మంచుకంటి కృష్ణమూర్తి పల్లెర యాదగిరి మహేందర్ ప్రభాకర్ సాయి నరేందర్ తదితరులు పాల్గొనడం జరుగుతుంది.

# పదోన్నతి పై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15) జనసముద్రం న్యూస్**




బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు ఉన్నత పాఠశాలలో విద్యను బోధించిన మందాడి ప్రతిమ ఉపాధ్యాయురాలు,మేడ్చల్ జిల్లా సూరారం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా కొండమడుగు హైస్కూల్లో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి,రాజపేట ఎంఈవో చందా రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,స్కూల్ చైర్మన్ స్వప్న,మాజీ చైర్మన్ రాజమల్లేష్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్.ఈ.డి స్క్రీన్ లపై రాజన్న దర్శనం.

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్టోబర్ 15 )**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం మొదలుపెట్టామని టెండర్ కూడా పూర్తి కావడం జరిగిందని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మీడియాతో మాట్లాడారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తుల దర్శనాలు కోడె మొక్కులు ఇతర పూజలు కల్పించే విషయమై చర్చించినట్లు తెలిపారు. మరో రెండు వారాల్లో కళ్యాణకట్ట ఇతర కట్టడాలు కూల్చివేతలు పూర్తవుతాయని, ఒకవైపు కూల్చివేతలు మరోవైపు మహా మండపం నిర్మాణం పూర్తి కావాల్సి ఉందన్నారు. ఆలయ తూర్పు భాగంలో ఎల్ఈడి స్క్రీన్ పై స్వామివారి, అమ్మవారి, గణపతి దర్శనం కల్పిస్తామన్నారు. ఆలయంలో స్వామి వారి ఏకాంత సేవల్లో మొక్కుబడి కోసం టికెట్లు తీసుకున్న భక్తుల గోత్రనామాలు చదివి పూజలు చేస్తారన్నారు. ఎల్. ఈ.డి స్క్రీన్ లపై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవచ్చన్నారు. భీమేశ్వరాలయంలో సైతం ఆర్జిత సేవలు భక్తులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

# గురుకుల్ అభివృద్ధికి అందరు సహకరించాలి-ఏనుగు సుదర్శన్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ఘట్కేసర్ గురుకుల్ మైదానం వద్ద బుధవారం రోజున జరిగిన సమావేశంలో సహకార బ్యాంకు చైర్మన్ రాంరెడ్డి మరియు మాజీ ఎంపీపి బండారు శ్రీనివాస్ గౌడ్ లతో పాటు మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వైయస్సార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక ఉద్యమాలు పాల్గొని వందేమాతరం అన్నందుకు రెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బన్సీలాల్ వ్యాస్ జి ఆయన తన ఆస్తులని గురుకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి,ప్రతి ఒక్కరికి విద్యా అందించాలని,గురుకుల్ పాఠశాల మరియు కళాశాల ఏర్పాటుచేసి వెయ్యిల



మంది జీవితాల్లో వెలుగులు నింపిన గురుకులను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని,అందుకు ప్రభుత్వ సహాయం కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.గురుకుల్ కి పుర్వవైభవం తిసుకువచ్చె విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాజకియాలతితంగా రాబోయే తరాలకు గురుకుల్ ఉపయొగపడే విధంగా గురుకుల్ ను మార్చుకోవాలని తెలియజేసారు. సమావేశం అనంతరం



గురుకుల్ వ్యవస్థాపకుడైన బన్సీలాల్ వ్యాస్ గురువు విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించకున్నారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని,జెఎసి చైర్మన్ మారం లక్ష్మ రెడ్డి,మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి,సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,అన్ను,సారా మురళి,కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,కామలాకర్,రొడ్డ యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,బొంత సుధాకర్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డులు పొందిన డిండి అంగన్వాడీ టీచర్, ఆయా

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15: డిండి :-**



నల్లగొండ జిల్లా దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 18 వరకు నిర్వహించబోయే పోషణ మాసంలో ఉత్తమ సేవలందించిన అంగన్వాడి టీచర్లకు,ఆయాలకు బుధవారం అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిండి మండలంలోని తవకలాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రం 2లో పనిచేస్తున్న టీచర్ భయ్యా రమా వెంకట్,డిండి పట్టణంలోని దర్గా వీధి అంగన్వాడి 1 కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న సైదమ్మ లు ఈ అవార్డులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ,దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో డానియల్, సూపర్వైజర్లు రేణుక రెడ్డి, రమణ,అంగన్వాడి టీచర్లు, ఆయాలు,ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డుల డ్రామా

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల బాకీ కార్డుల పేరుతో గ్రామాలలో తప్పుడు విధానాలకు తెరతీసారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బుధవారం తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో ఎన్నో వాగ్దానాలు చేసి మరిచిపోవడం జరిగిందన్నారు దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని వాగ్దానం చేయడం మోసపూరిత వాగ్దానాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఆరు గ్యారంటీలలో నాలుగు నెరవేర్చడం జరిగిందని ఇంకా రెండు




గ్యారెంటీలను నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే హామీలు ఇవ్వకున్నా రైతు రుణమాఫీ సన్న బియ్యం రేషన్ కార్డులు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను చేపట్టామన్నారు మా ప్రభుత్వానికి ఇంకా మూడు సంవత్సరాలు కాలపరిమితి ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్యారంటీ కార్డు పేరుతో స్థానిక ఎన్నికల నేపథ్యంతో గ్రామాలలో తిరుగుతున్నారని అన్నారు అన్నిటికంటే బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వేములవాడ రాజరాజేశ్వరునికి ఏటా 100 కోట్లు ఇస్తానని వాగ్దానం చేసి ఆ హామీని నెరవేర్చకపోవడం



అన్యాయమన్నారు దేవుడిని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాధారణ ప్రజలను మోసం చేయడం వారికి పెద్ద లెక్క కాదన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నాయకులు మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్కే సాహెబ్ షేక్ గౌస్ చిన్ని బాబు మండే శ్రీనివాస్ గోపాల్ రెడ్డి బండారి బాల్ రెడ్డి నంది కిషన్ కదిరి శ్రీనివాస్ గౌడ్ ముక్క శంకర్ దేవేందర్ యాదవ్ జంకెలచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఫ్రెషర్స్ డే

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
బుధవారం అమంగల్ భవాని గార్డెన్స్ లో మాస్టర్స్ డిగ్రీ కళాశాల. వారి ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్. .హాజరై విద్యార్థులకు విద్యపై మరియు భవిష్యత్తుపై తగు సూచనలు చేయడం జరిగింది. విద్యార్థులు కష్టపడుతూ చదువుపై ఇష్టం పెంచుకొని కని పెంచిన తల్లిదండ్రులకు మరియు విద్యను భోదిస్తున్న గురువులకు మంచి పేరు తీసుకొని రావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ చందు నాగరాజు, శివలింగం, చెన్నయ్య, కృష్ణయ్య, బిక్షపతి,విశ్వం, యాదయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.




# భారతదేశ మిస్సైల్ మ్యాన్ ఘనంగా అబ్దుల్ కలాం జయంతి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15**
మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు బేతోలు గ్రామంలో అబ్దుల్ కలాం యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు. పండ్లు. పంచిపెట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం ఉన్నంత విద్యాసభ్యసించి శాస్త్రవేత్తగా ఎదిగారని యావత్ ప్రపంచం దృష్టిని తన వైపు తిప్పుకున్న మహానీయుడు అని కొనియాడారు. సైంటిస్టు గా సేవలు అందించడమే కాకుండా రాష్ట్రపతిగా దేశ అత్యున్నత పదవిని ఆదిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా. షేక్ ఇమ్రాన్. షేక్ షరీఫ్ .షేక్ రియాజ్. షేక్ అఫ్రీద్. షేక్ ఇర్ఫాన్. సయ్యద్ నాజర్. షేక్ జహీర్. మహమ్మద్ యునిస్. షేక్ ఫారుక్. షేక్ మున్నా. షేక్ హజారుద్దీన్ . షేక్ హర్షద్ బాబాషేక్ రెహాన్.

# కరీంనగర్ నాకా చౌరస్తాలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి

- **బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 15**
కరీంనగర్ పట్టణంలోని నాకా చౌరస్తాలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. భారత పదకొండవ రాష్ట్రపతి గా పనిచేసిన అబ్దుల్ కలాం అంతకుముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో ) లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.1998 లో భారత దేశ పాక్రాన్.2, అను పరీక్షల్లో కీలకమైన సంస్థగత , సాంకేతిక లో అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారన్నారు. అందుకే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అబ్దుల్ కలాం భావితరాలకు గుర్తుండిపోయేలా ఆయన విగ్రహాన్ని కరీంనగర్ లో ఏర్పాటు చేయాలని అధికారులకు , ప్రజా ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగావిజ్ఞప్తి చేశారు.

# బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలి

- బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలి
- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15 నల్గొండ జిల్లా.దేవరకొండ**







బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలని, బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ), బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో దేవరకొండ సిపిఐ కార్యాలయం నుండి ఐబీ, కోర్టు, బస్ స్టాండ్ వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించి బస్ స్టాండ్ ముందు 167 జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి. మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక కర్త, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు దయచేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ,బిసి హక్కుల సాధన సమితి, బిసి సంఘం నాయకులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,పందుల యాదయ్య,నీలా వెంకటయ్య, మొగిల్లా వెంగలయ్య,లింగంపల్లి అనిత, జనార్దన్ రాజు, వరికుప్పల శ్రీను, రెడ్డి యాదయ్య, కోటేష్, శంసుందర్, కూరెళ్ల కృష్ణమాచారి, గంగిడి రాంరెడ్డి,జక్క మాధవరెడ్డి, జూలూరి జ్యోతిబస్,తోటపల్లి నగేష్, ఎండి మైనొద్దీన్,శ్రీపతి భూపాల్ రెడ్డి, వట్టేపు శివకుమార్, గంగలి పుల్లయ్య,కాటం గోవర్ధన్, మద్ది వెంకటయ్య, జల్లెల్ల లింగామయ్య, ఉడుత జంగయ్య,మావిళ్ల వెంకటయ్య దాసరి మహేష్,తదితరులు వున్నారు

# ఎల్ఓసి ని అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15) జనసముద్రం న్యూస్**



భూదాన్ పోచంపల్లి:-అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామానికి చెందిన జింక బాలమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2,50,000/- రూపాయల ఎల్ఓసి ని అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల్ నాయక్

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పరిధిలో జంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఏర్పుల మంజుల హఠాత్తుగా మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న దేవసోత్ తిరుమల్ నాయక్ తన వంతు సహాయంగా రూ.5000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఇస్లావత్ బాలు నాయక్,ఏర్పుల చిత్తారి,కన్నెబోయిన అసలు,దేవసోత్ రామా నాయక్,ధనావత్ భాస్కర్ నాయక్,ఇస్లావత్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

- మల్కాజిగిరి ఘంటారావమ్



మల్కాజిగిరి : భారత క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల్ నాయక్

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పరిధిలోని జంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల మంజుల హఠాత్తుగా మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న దేవసోత్ తిరుమల్ నాయక్ తన వంతు సహాయంగా రూ.5000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఇస్లావత్ బాలు నాయక్,ఏర్పుల చిత్తారి,కన్నెబోయిన అసలు,దేవసోత్ రామా నాయక్,ధనావత్ భాస్కర్ నాయక్,ఇస్లావత్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘన నివాళులు ఈటెల

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**




మల్కాజిగిరి:భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నెతెచ్చిన మహనీయుడు, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా.. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు.

# జనశక్తి నుండి ఈనాటి మావోయిస్టు వరకు ఎదురుదెబ్బలు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15**





ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు చరిత్ర ప్రజల కోసం పోరాడే నాయకులు నమ్ముకున్న సిద్ధాంతానికి వెన్నుపోటు పొడుస్తున్న ఎన్నో చేదు జ్ఞాపకాలు అప్పుడు నిమజ్జనం పేరుతో ఇప్పుడు విరమణ పేరుతో లొంగుబాటు ఇటీవల మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతున్న వార్త మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను లోంగిపోతున్నారు అన్న వార్త అటు ఇటని మల్లోజుల వేణుగోపాల్ లొంగిపోనే లొంగిపోయారు మామూలుగా కాదు సాయుధ పోరాటాన్ని విరమించాలని కోరుతూ లేఖల దుమారం ఆయుధాలతో 60 మంది సహచరులతో మహారాష్ట్ర సర్కార్ ఎదుట లొంగిపోతూరన్న వార్త ఇప్పుడు మీడియాలో ట్రెండ్ అవుతుంది ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదు లేఖల కలకలంతో మొదలై మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు దాకా అనేక పరిణామాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారు యాదృచ్ఛికంగా అయినా ఓసారి చరిత్రలు వెనక్కి వెళ్లి చూస్తే ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భాలు కనిపిస్తాయి సిరిసిల్ల రైతాంగ పోరాటాలు జగిత్యాల జైత్రయాత్ర నుంచే ఇక్కడ నుంచి అనేకమంది నాయకులుగా ఎదిగారు దేశవ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలలో వాళ్లది అత్యధిక భాగం అయితే ఇక్కడ సిరిసిల్ల రైతాంగ పోరాటాల ప్రేరణతో సిపిఐ ఎంఎల్ జనశక్తి సిరిసిల్ల ప్రాంతంలో బలమైన శక్తిగా ఉండింది అప్పట్లో ఆ పార్టీకి ఈ ప్రాంతంలో బలమైన ప్రజా సంఘాలతో పాటు దళాల నిర్మాణం కూడా ఉండేది 2002 లో అప్పటి జనశక్తి జిల్లా కార్యదర్శి రణధీర్ పలువురు జిల్లా కమిటీ సభ్యులతోపాటు ఈ ప్రాంతంలో పనిచేస్తున్న జనశక్తి దళాలు ఆయుధాలు తో సహా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎదుట అప్పటి ఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో లొంగిపోయారు ఆనాడు వేములవాడ పట్టణంలో జనశక్తి నిమజ్జనం పేరుతో భారీ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు జనశక్తి పని అయిపోయిందంటూ ప్రకటించారు ఈ ప్రాంతంలో వెనుక పట్టు పట్టిన జనశక్తి తిరిగి పుంజుకునేందుకు చేసిన అనేక ప్రయత్నాలు ఫలించలేదని చెప్పాలి అయితే అక్కడితో అయిపోయింది అనుకుంటే చరిత్ర మరోలా గుణపాటాలను అందించింది అప్పటికే మిగిలిపోయిన అతి కొద్దిమంది క్యాడర్ తో ఒరిస్సా రాష్ట్రంలో కళింగ నగర్ ఆదివాసుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్మాణం జరిగినట్లు చూడవచ్చు సరిగ్గామూడున్నర దశాబ్దాల తర్వాత ఇప్పుడు మావోయిస్టు పార్టీ అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటుంది ఆపరేషన్ కగార్ లో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నేరుగా మావోయిస్టులపై ఉక్కు పాదం మోపిందనే చెప్పాలి హఠాత్తుగా అయితే జరిగిన పరిణామం కాదు గాని మల్లుజుల వేణుగోపాల్ విషయంలో దశలవారీగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి మల్లోజుల వేణుగోపాల్ తో పాటు ఆయుధాలు దించబోమని సికాస లేక కలకలం రేపుతోంది మల్లోజుల వేణుగోపాల్ రణధీర్ లా ఘటనలు ఒకనాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన నాయకులే కావడం యాదృచ్ఛికమే అయినా చరిత్రను మలుపు మలుపు తిప్పిన పోరాటాలకు కేంద్రాలు కావడం యాదృచ్ఛికం కాదు అవి ప్రజల పై ప్రభుత్వాలు చేస్తున్న ధమనకాండ నుంచి పేళ్ళుబుకీన ఆగ్రహ జ్వాలలు ఆనాడు దేశంలో చోటుచేసుకున్న పరిస్థితుల కంటే ఈనాడు ఇంకా దారుణమైన పరిస్థితి ఉన్నాయన్నది ప్రజల పరిస్థితిలను గమనిస్తే అర్థమవుతుంది ఆనాటి జనశక్తి రణధీర్ నుంచి ఈనాటి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు దాక చరిత్ర నేర్పుతున్న ఎన్నో గుణపాఠాలు సమాజం ముందు ఉన్నవి ఈ పరిస్థితులు ఏ పరిణామాలకు దారి తీస్తాయి అన్నది చరిత్ర చెప్పాల్సిందే.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15 నల్గొండ జిల్లా.దేవరకొండ**



నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేడు దేవరకొండ మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో.ఎ ఐ సీ సీ.సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు బిశ్వాత్ రాజా మహంతి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐ సీసీ సెక్రటరీ మరియు.ఏఐసీసీ. పరిశీలకులు బిశ్వాత్ రాజా మహంతి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,గడ్డం వెంకటయ్య,వెంకటయ్య, నారాయణ,కొర్ర శ్రీను,రాజు నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలి.

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15 నల్గొండ జిల్లా.దేవరకొండ**



నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో.ఎ ఐ సీ సీ.సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు బిశ్వాత్ రాజా మహతి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుల ఎన్నికపై పార్టీ నాయకులు మరియు కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతమవుతోందని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ అభ్యర్థులకు టికెట్లకు సిఫారసు చేసే అధికారం డీసీసీలకే ఉంటుందని వెల్లడించారు.ఈ ప్రక్రియతో మండల, గ్రామ పార్టీ నాయకులకు కీలక అధికారాలు అప్పగిస్తారని వివరించారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైందని, పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించి ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనేలా అభియాన్ కార్యాచరతో ముందుకెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో .ఎ ఐ సీ సీ. సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు బిశ్వాత్ రాజా మహతి గారు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. నియోజక వర్గ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ తో 1.5 లక్షల ఉద్యోగాలు: యార్లగడ్డ

## డేటా సెంటర్ ఏర్పాటుపై జగన్ వైఖరి తెలపాలి

గన్నవరం, నియోజకవర్గం-
ఇంచార్జ్ సురేష్( జనసముద్రం,న్యూస్):అక్టోర్15

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల 1.50 నుండి 1.80లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావ్ స్పష్టం చేశారు.
బుధవారం బుధవారం ఉదయం తాడేపల్లిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి అతిపెద్ద పెట్టుబడి విశాఖపట్నం వచ్చిందని, ఇక్కడ 15 మిలియన్ డాలర్ల ఖర్చుతో గూగుల్ డాటా కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ కేంద్రం ఏర్పాటుతో రాష్ట్రానికిపెద్దసంఖ్యలోఐటీపరిశ్రమలురానున్నాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదులో 4.4 బిలియన్ డాలర్లతో అమెజాన్ వెబ్ సర్వీస్ ఏర్పాటుచేయగా 48 వేల మందికి ఉద్యోగాలు లభించాయని, మహారాష్ట్రలో 8.3 బిలియన్ డాలర్లతో ఏర్పాటు చేసిన డేటా సెంటర్లో 81,300 మందికి ఉద్యోగాలు లభించాయని, ఈ లెక్కన చూస్తే 15.5 బిలియన్లతో విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా కేంద్రంలో 1.8 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. ఇక్కడ డాటా కేంద్రం ఏర్పాటు చేయడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పరంగా పరుగులు పెడుతుందని యార్లగడ్డ



పేర్కొన్నారు. విశాఖలో డాటా కేంద్రం ఏర్పాటు చేయటం వైసిపి నాయకులకు మింగుడు పడటం లేదని రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవటమే ధ్యేయంగా వారి ప్రవర్తన ఉందని మండిపడ్డారు. గూగుల్ డేటా సెంటర్అంటేఅదికోళ్లఫారంషెడ్డుఅనుకుంటున్నారేమో అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు గంట, అరగంట, గుడ్డు మంత్రులతో చంద్రబాబును లోకేష్ ను తిట్టించడమే ధ్యేయంగా పనిచేశారని ఇప్పుడు మళ్ళీ అదే మాజీ మంత్రులతో ఆరోపణలు, విమర్శలు చేయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని వైసిపి నాయకులకు కడుపు మంటగా ఉందని విమర్శించారు. మాజీ ఎంపీ వివరాలను గూగుల్ టేక్ అవుట్ ద్వారా సిబిఐ బయటకు తీయడంతో వైసిపి నాయకులకు గూగుల్ పట్ల విరక్తి భావంతో మాట్లాడుతున్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటుకు చంద్రబాబు ఎంతగానో కృషి చేశారని, అదే మైక్రోసాఫ్ట్ వెండర్ షిప్ తీసుకుని ఉంటే వ్యక్తిగతంగా చంద్రబాబు నాయుడుకు వేల కోట్ల ఆదాయం సమకూరేదన్నారు. ఆయన రాష్ట్ర భవిష్యత్తు,యువతఉద్యోగాల కోసం హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయిస్తే నేడు దాదాపు పది లక్షల మందికి ఐటీ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేందుకు ఆ సంస్థ దోహద పడిందన్నారు. గూగుల్ టాటా సెంటర్ సెంటర్ ఏర్పాటుపై జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా యార్లగడ్డ డిమాండ్ చేశారు. మీరు గుడ్లు, బొబ్బట్లు పరిశ్రమలు తెస్తే మేము ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ తెచ్చామని ఛలోక్తులు విసిరారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజలపై గుడ్డు, గంట, అరగంట నాయకులు కాకుండా వైసీపీలోని ఐటి నిపుణులతో బహిరంగ చర్చకు తాను సిద్దమని యార్లగడ్డ సవాల్ విసిరారు.

# ప్రధాన ఉపాధ్యాయులుసమ్మెట వెంకటరాజు దంపతులకు ఘనంగా వీడ్కోలు




రైల్వే కోడూరు జనసముద్రం,న్యూస్ అక్టోబర్ 15

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం
పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గా సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తూ విధులు నిర్వహిస్తూ బదిలీ పై రాజంపేట మండలం తాళ్లపాక ఇసుకపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా 15/10/2025 మధ్యాహ్నం రెండు గంటల నుండి భారీ వీడ్కోల సభ ఏర్పాటు చేసి ఘనంగా దుశ్శాలవాలతో గజమాల లతో సన్మానించి, విద్యార్థులకు గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులకు విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు ఆధ్వర్యంలో జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం చంద్రమ్మ అందరికీ లడ్డు ప్రసాదాలను, అనేక రకాల కూల్ డ్రింక్స్, ఫ్రూట్ జ్యూస్ అందించారు అంతక ముందు నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగం నూతన డీఎస్సీ ద్వారా సాధించి నూతన మహిళా ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టిన నాగిపోగు .పవిత్ర మహిళా ఉపాధ్యాయురాలికి మరియు ఉపాధ్యాయురాలి శ్రీవారికి ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అంతకుముందు సుదీర్ఘకాలం ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసి, బదిలీ నిమిత్తం పాఠశాల నుండి రిలీవైన ప్రధాన ఉపాధ్యాయులు సమ్మెట వెంకట రాజు దంపతులు పాఠశాలకు బహుత్తరమైన విద్యా సేవలు దంపతులు ఇద్దరూ అందించారని వారిని ప్రత్యేకంగా అభినందించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి.ఇ.ఏ,రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు మరియు గ్రామ పెద్దలకు గ్రామస్తులకు ప్రత్యేకమైన విందు ఏర్పాటు చేసి అందరి అభినందనలు పొంది ప్రధాన ఉపాధ్యాయులు సమ్మెట వెంకటరాజు దంపతులకు ప్రత్యేకమైన గుర్తింపు ఉండే విధంగా మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణములో భారీ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఖరీదైన దుశ్శాలవాలతో సన్మానించి వీడ్కోలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఈ ఎ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్య స్వామి, ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం చంద్రమ్మ, ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు, జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టమ్. రఘురామయ్య, గ్రామ పెద్దలు కొట్టం సాగరయ్య ,కొట్టం పెంచలమ్మ ,సిగమాల ఉమాదేవి, మడగలం రోజమ్మ, జీవనజ్యోతి ఆనంద నిలయం పెద్దలు శ్రీరాములు గౌడ్, సుబ్బరాయుడు, ఇరుగు దిండ్ల.సుబ్బలక్షమ్మ, పసుపులేటి గౌరమ్మ, పట్టాభి ,పాణ్యం వెంకటసుబ్బమ్మ, పాణ్యం అరుణ, ఈనరాతి సుబ్రమణ్యం, ఈనరాతి అరుణ, ఈన రాతి వెంకటయ్య, దేవర చిన్నయ్య, దేవర పెంచలయ్య, ధారా సుబ్రహ్మణ్యం, ధారా చిన్నయ్య, దారా నరసింహులు, ధారా రాజయ్య మరి కొంతమంది పెద్దలు విద్యార్థులు భారీగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.
భవిష్యత్తు తరాలకు ప్రధాన ఉపాధ్యాయుడు సమ్మెట వెంకటరాజు వీడ్కోలు సభ ప్రత్యేక గుర్తింపుగా జరిగిందని గ్రామస్తులు గ్రామ పెద్దలు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తెలిపారు

# యువత అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలి

జనసముద్రంన్యూస్, మాచర్ల , అక్టోబర్ 15

ప్రస్తుతసామాజిక రాజకీయ పరిస్థితులను గమనించి తప్పకుండా యువత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలని మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్ అన్నారు.
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని స్థానిక వి వి ఎన్ గార్డెన్స్ లో జరిగిన అబ్దుల్ కలాం 95వ జయంతి, అబ్దుల్ కలాం సేవా సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.
అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అబ్దుల్ కలాం దేశమే కాకుండా ప్రపంచం గర్వపడేలా వారి వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుకున్నారని భారత రాష్ట్రపతిగా, భారతరత్నగా మిస్సైల్ మాన్ గా ఆయన రూపొందటంలో ఆయన చేసిన కృషి, నిజాయితీని మనందరంఅలవర్చుకోవాలనివిద్యార్థులకు ఉద్బోధించారు. పది రూపాయలు డాక్టర్ గా రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన డాక్టర్ నూరిపారి విద్యార్థులను ఉత్తేజపరుస్తూ తన స్ఫూర్తివంతమైన ప్రసంగం చేశారు. చదువుకున్న దగ్గర నుండి మనం ఏర్పరచుకునే లక్ష్యం మన తల్లిదండ్రులని అలాగే సమాజాన్ని ఉద్ధరించే విధంగా ఉండాలన్నారు.




మాచర్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం మనందరికీ ఒక గొప్ప పాఠమని విద్యార్థులందరూ ఆయన స్ఫూర్తితో చదువుకునీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాషావలి మాట్లాడుతూ పేదరికం నుండి బయటపడి గొప్పగా జీవించడానికి కలాం ఆశయాలను మనం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల మున్సిపల్ ఛైర్మన్ బడే జానీ, ప్రముఖ సినీ పాత్రికేయుడు ప్రభు, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ రామకృష్ణారావు, కృష్ణవేణి కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, గుర్రం జాషువా మనవడు సుశీల్ జాషువా, కవి కరిముల్లా, వాసవి క్లబ్, జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, చాకలి ఐలమ్మ సేవా కమిటీ అధ్యక్షులు మన్నెం పాండు రంగారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, బత్తుల దుర్గారావు, డాక్టర్ శాంతి బాయి, ఆయేషా సుల్తానా, బృంగా రమణ, ఆవుల ఆంజనేయులు, నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు. వికలాంగులకు సేవ చేసిన అనేక మందినీ, అతిథులను మున్సిపల్ చైర్ పర్సన్ ఉత్తమ సేవా పురస్కారాలతో సన్మానించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# పుర్రు లింగయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన కోమటి వీరు

## మట్టి ఖర్చులు నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందజేత



జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 15

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశానుసారం మాచర్ల పట్టణంలోని స్థానిక 24వ వార్డులో తెలుగుదేశం పార్టీ కార్యకర్త పుర్రు లింగయ్య అనారోగ్య కారణంతో చనిపోవడం జరిగింది. వారి పార్థివదేహానికి నియోజకవర్గ తెలుగు యువత కోమటి వీరు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించి, కుటుంబ మట్టి ఖర్చుల నిమిత్తం పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో కలాం సేవలు మరువలేనివి : యార్లగడ్డ

గన్నవరం, నియోజకవర్గం-
ఇంచార్జ్ సురేష్( జనసముద్రం,న్యూస్):అక్టోర్15



భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యేయార్లగడ్డవెంకట్రావు కొనియాడారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం ఉదయం కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణం గా ఇంటింటికి దినపత్రికలు పంపిణీ చేయగా వచ్చిన డబ్బుతో చదువుకున్న కలం దేశానికి రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించారన్నారు. ఇస్రో చైర్మన్గా పనిచేసిన ఆయన భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో తిరుగులేని శక్తిగా నిలిపారని ప్రశంసించారు. ప్రోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో కలాం చూపిన తెగువ మరువలేనిదని, తద్వారా భారత శక్తి సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని గుర్తు చేశారు. అహర్నిశలు దేశం కోసం శ్రమించిన కలాం లేని లోటు పుడ్చలేనిదని యార్లగడ్డ పేర్కొన్నారు.

# కసి రెడ్డి గారి పల్లెలో ఎలాంటి అక్రమాలు జరగలేదు. తాసిల్దార్



రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15

రామాపురం మండలం కసిరెడ్డీ గారి పల్లి గ్రామం సర్వేనెంబర్ 841 లో 3-61 లో కడప నగరానికి చెందిన బాల గురవయ్య తన భూమిలో అదే గ్రామానికి చెందిన రేఖం మనోజ్ కుమార్ ఆక్రమించుకున్నట్లు కథనాలు వచ్చాయని తాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు సర్వే నెంబర్ 839లో డాబా దుకాణాల సముదాయం రేఖం మనోజ్ కుమార్ పేరు మీద ఉన్నాయనిబాలగురవయ్య సంబంధించిన సర్వేనెంబర్ 841లో ఎలాంటి ఆక్రమణ జరగలేదని ఈ భూమి విషయంకోర్టు పరిధిలో ఉందనితాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. విషయంపై రేఖం శ్రీమన్నారాయణ విలేకరులతో మాట్లాడుతూ మా భూమిలోన డాబా దుకాణ సముదాయాన్ని నిర్మించుకున్నానని ఒకరి భూముల్లోకి పోవాల్సిన అవసరం నాకు లేదని ఆయన తెలిపారు కడపకు చెందిన బాల గురవయ్య అనే వ్యక్తి ఇలాంటి అసత్య ప్రచారాలు చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సిపిఆర్ హృదయ శ్వాస కోశ పునర్జీవనం పైన శిక్షణ డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జనసముద్రం)( రాజుపాలెం) :



మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పైన శిక్షణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడం తేడా హృదయ స్పందన ఆగిపోయి నప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని తెలియపరిచి సిపిఆర్ అనగా సి కార్డియో గుండెకు సంబంధించినది. పి పల్మనరీ ఊపిరితిత్తులకు సంబంధించినది. ఆర్ . రిసషిటేషన్ పునరుద్ధరణ లేదా తిరిగి బ్రతికించడం అని తెలియపరిచి అక్కడి వారందరిచే ప్రతిజ్ఞ చేయించి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రియదర్శిని ఏఎన్ఎంలు నాగమణి మస్తాన్ ది ఆశాలు సుజాత ఆయుష్ సిబ్బంది లక్ష్మినారాయణ యోగా టీచర్ వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ శిక్షణ కార్యక్రమం ఈ వారం రోజులు ప్రతి గ్రామంలో ఉంటుందని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరిచారు.

# కుర్ర వెంకటరమణ దశదినకర్మ కార్యక్రమంలో

## పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం బుధవారం రోజు మధ్యాహ్నం లక్కిరెడ్డిపల్లె పట్టణం నందు గల టిడిపి సీనియర్ కార్యకర్త కుర్ర వెంకటరమణా దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించి, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపిన రాయచోటి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇంచార్జ్ యనమల మదన్మోహన్, ఉమాపతి రెడ్డి, గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, ఆదిమలం రామచంద్ర, రమ్య రాయల్, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్,కుర్ర సునీల్ బంధుమిత్రులు, టిడిపినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం కృష్ణ వివాహ వేడుకలలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15



బుధవారంఉదయంరామాపురంమండలం, కల్పనాయునిచెరువు గ్రామంలో గల మండిపల్లి అభిమాని కోలాటం కృష్ణయ్య వివాహ వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నం రెడ్డి. మౌర్యా రెడ్డి ...
ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు..

## పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ కృతిక శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బీసీ నేతలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట, అక్టోబర్ 15**



పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ కృతిక శుక్లా ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా యువజన అధ్యక్షులుమాదాసుపృథ్వీరాజ్‌సాయి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని బీసీ సమస్యలపై చర్చించడం జరిగింది. రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఆలా శివ గోపి, బీసి నాయకులు కాళహస్తి నవీన్ కుమార్, నక్కా గోపి, మాదాసు సాయి తేజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివి : కుక్కమూడి ప్రసాద్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 15:**

రచయిత, ప్రొఫెసర్, శాస్త్రవేత్త, భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివని,ఈ దేశ ప్రగతికి బాటలు వేసిన మహా మనిషి ఏపీజే అబ్దుల్ కలాం అని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం (డిబిఎస్ఎస్ఎస్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా మెయిన్ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పనిచేశారని ,రాష్ట్రపతికి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ మరియు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రోలో) లో పనిచేశాడన్నారు. ఆయన భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలో 1931అక్టోబర్ 15న జన్మించారని,

కష్టపడి చదువుకొని కృషి పట్టుదలతో ఆయన ప్రపంచ గర్వించే స్థాయికి ఎదిగాడని యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకుడు అల్లి అచ్చయ్య పాల్గొన్నారు.

## ఈనెల 19న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గం జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15:**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నకు విచ్చేసిన వామ్ పల్నాడుజిల్లా అధ్యక్షులు చందోలు ప్రకాష్ రావు సమక్షంలో జిల్లా కమిటీలోకి ఉపాధ్యక్షులుగా గుండా వెంకట ఉమామహేశ్వరరావు, ముచ్చర్ల రామ కోటేశ్వరరావు,

కార్యదర్శులుగా ఊటుకూరి రాము, ఆతుకూరి కృష్ణారావు లను ఎన్నుకోవడం జరిగినది. ఈనెల 19న మంగళగిరి బైపాస్ లోని సి కె కన్వెన్షన్ హాలు నందు రాష్ట్ర నాయకులు సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు దేవతిభగన్నారాయణ మరియు పాలకవర్గం అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుగును కావున ఆర్యవైశ్య సోదరులందరూ పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు చందోలు ప్రకాష్ రావు పిలుపు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భవిరిశెట్టి రామారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్పిఆర్ కృష్ణ, నగరేశ్వర స్వామి ధర్మకర్త యక్కల శ్రీనివాసరావు, వాసవి జాగృతి ట్రెజరర్ ఆతుకూరి భాస్కర్, కట్టమూరి అప్పారావు, సీనియర్ జర్నలిస్టు జవ్వాజి. సాంబశివరావు , కాకుమాను మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కీటక జనిత పేదల గురించి అవగాహన



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15:**

ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్వకాటిపల్లి సచివాలయం నందు బుధవారం కీటకజనిత వ్యాధుల గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ దోమ పుట్టకూడదు, పుట్టిన దోమ మానవుని కుట్టకూడదు అని తెలియపరిచారు. ప్రతి వ్యక్తి ప్రతి కుటుంబం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు. సిహెచ్ఓ టి. హవిలా సి పి ఆర్ గురించి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. సూపర్వైజర్ జి. భాస్కర్ రెడ్డి ఎంపీపీ స్కూల్ నందు చేతుల పరిశుభ్రత గురించి పిల్లలకు తెలియజేయడం జరిగినది.అలాగే మధ్యాన్న భోజనం పథకాన్ని తనిఖీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త జి. వనిత, ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

## శ్రీశైలం ఈనెల 16న పర్యటిస్తున్న నరేంద్ర మోడీ పరిశీలిస్తున్న పోలీసు అధికారులు





**జనసముద్రం (న్యూస్ నంద్యాల జిల్లా) శ్రీశైలం క్షేత్రం 15 అక్టోబర్**

శ్రీశైలం పుణ్యక్షేత్రం స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రం దేవస్థానంలో పోలీస్ అధికారులు ఉన్నతాధికారులు దేవస్థానం సిబ్బంది సిబ్బంది

ఆయనకి స్వాగతం పలుకుతూ ఆహ్వానించడానికి దేవస్థానం అనేక చర్యలు తీసుకుంటుంది దేవస్థానం దేవస్థానాన్ని పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది ఉన్నత అధికారులు

## అక్టోబర్ 19న జరుగనున్నప్రపంచ ఆర్యవైశ్య మహాసభ... రాష్ట్ర కార్యవర్గ జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 15 :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నకు విచ్చేసిన వామ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చందోలు ప్రకాష్ రావు సమక్షంలో జిల్లా కమిటీలోకి ఉపాధ్యక్షులుగా గుండా వెంకట ఉమామహేశ్వరరావు, ముచ్చర్ల రామ కోటేశ్వరరావు, కార్యదర్శులుగా ఊటుకూరి రాము, ఆతుకూరి కృష్ణారావు లను ఎన్నుకోవడం జరిగింది. ఈనెల(అక్టోబర్)19న మంగళగిరి బైపాస్ లోని సి కె కన్వెన్షన్ హాల్ నందు రాష్ట్ర నాయకులు సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగన్నారాయణ మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగును. కావున ఆర్యవైశ్య సోదరులందరూ పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు చందోలు ప్రకాష్ రావు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భవిరిశెట్టి రామారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్పిఆర్ కృష్ణ, నగరేశ్వర స్వామి ధర్మకర్త యక్కల శ్రీనివాసరావు, వాసవి జాగృతి ట్రెజరర్ ఆతుకూరి భాస్కర్, కట్టమూరి అప్పారావు, సీనియర్ జర్నలిస్టు జవ్వాజి. సాంబశివరావు , కాకుమాను మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పై అవగాహన,

**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం, విశాఖపట్నం,,15-10- 2025,**



జాతీయ యువజనోత్సవం 2025ను ది వీక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ గా పునర్నిర్మించారు, ఈ కార్యక్రమందేశవ్యాప్తంగాడైనమిక్‌యువనాయకులను ఎంపిక చేయడానికి ప్రణాళిక చేయబడింద. ఈ సందర్భంలో,నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నంతో కలిసి సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది యువతను నమోదు చేసుకోవడానికి ఒక ప్రచారాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ, వీక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రౌండ్‌టేబుల్స్ సాంకేతికత, యువతకు సాధికారత, వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచడం, భారతదేశాన్ని ప్రపంచ స్టార్టప్ రాజధానిగా మార్చడం, క్రీడా మరియు ఫిట్ దేశం, ప్రపంచ తయారీ శక్తి కేంద్రం, భారతదేశాన్ని పూర్తిగా సుస్థిరత వైపు నడిపించడం, భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాలను నిర్మించడం

మరియు మహిళలను సాధికారపరచడం మరియు సామాజిక సూచికలను మెరుగుపరచడం వంటి కీలక అంశాలపై దృష్టి సారిస్తాయని అన్నారు. విక్షిత్ భారత్ కోసం మీ ఆలోచనలను ఎన్ ఎస్ ఎస్పంచుకోవడానికి ఇప్పుడే నమోదు చేసుకోండి. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, లీలా ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు

## ట్రంప్ టారిఫ్స్ పట్ల మోడీ మౌనం మన వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం అమెరికా ఆదిపత్యాన్ని ప్రతిఘటిద్దాం



**దొనకొండ అక్టోబర్ 15 జనసముద్రం :**

మండల కేంద్రంలో నీ పుర వీధులలో సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం భారత వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. ట్రంప్ ప్రభుత్వం విధించిన టారిఫ్ టెర్రరిజంకు వ్యతిరేకంగా బుధవారం సిపిఎం కార్యకర్తలు దొనకొండ వీధుల్లో, బస్టాండు రైల్వే స్టేషన్ సెంటర్లలో కరపత్రాలు పంచి, అమెరికా వాణిజ సుంకాల వల్ల దేశానికి జరిగే నష్టం పై ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మన వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ చాలా నామమాత్రమని అన్నారు.

మనదేశంలో వ్యవసాయం చేసే రైతుల సంఖ్య అమెరికా కంటే చాలా ఎక్కువ అని, వ్యవసాయంపై ఆధారపడి జీవించే వాళ్ళు 65 కోట్ల మంది పైగా ఉన్నారని అన్నారు. మనదేశంలో ఎకరం రెండు ఎకరాలు ఉన్నవాళ్లు కూడా వ్యవసాయం చేస్తారని, అమెరికాలో ఒక్కో రైతు వెయ్యి ఎకరాలకు పైగా వ్యవసాయం చేస్తారని అన్నారు.

అమెరికాలో వ్యవసాయదారునికి వంద రూపాయలు ఖర్చు పెడితే ప్రభుత్వం 40 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని, తెలిపారు. ఇండియా లో అది కేవలం 3 రూ మించి లేదని అన్నారు. ఈ పరిస్థితుల్లో అత్యధిక సబ్సిడీలు పొందిన అమెరికన్ కంపెనీల ద్వారా తయారవుతున్నవ్యవసాయఉత్పత్తులుభారతదేశంలోకి దిగుమతి అయితే భారత వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు రైతులతో పాటు వారి మీద ఆధారపడి పని చేసే కూలీలకు పనులు లేకుండా పోతాయని అన్నారు. అంతేకాక అమెరికా ఉత్పత్తులపై మనం ఆధారపడితే క్రమంగా వారి ఆధిపత్యం లోకి మన దేశం పోతుందని అన్నారు.

ప్రత్తి దిగుమతులపై సుంకాలు తొలగించినందున వ్యవసాయదారులతోపాటు బట్టల పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడుతుందని, వేలాది ఉద్యోగాలు కోల్పోతారని అన్నారు. మనదేశంలో ఉత్పత్తి అయ్యే రొయ్యలపై అమెరికాలో టాక్స్ లు పెంచినందున చాపలు, రొయ్యల చెరువులపై ఆధారపడుతున్న రైతులు, కూలీలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్న ట్రంపు టారిఫ్ విధానాన్ని మోడీ ప్రభుత్వం వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ స్వార్ధ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ట్రంపు టారిఫ్ పట్ల మౌనం దాలుస్తున్నారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. రష్యా నుండి మన దేశం ఆయిలు దిగమతులు చేసుకుంటున్నందుకు సుంకాలు వేస్తున్నానని ట్రంప్ మాట్లాడటం అభ్యంతరకరమని అన్నారు. ఎటువంటి పన్నులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులన్నీ ఇండియాకు దిగుమతి చేసేందుకు మోడీ ప్రభుత్వం ఒప్పుకున్నదని ట్రంపు ప్రకటించడం పట్ల మోడీ మౌనం దాల్చడం ఆందోళనకరమని అన్నారు. అమెరికా అధిపత్యానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం నిలబడాలని, అందుకు ప్రజలు మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చిరుపల్లి అంజయ్య కుందుర్తి చిన్న నరసింహులు కర్ణ కృష్ణా కురవాడి రామయ్య కొండా ఫ్రాన్సిస్ కె యేసుదాసు మేళం ఉదయ్ కుమార్ వై .కోటేశ్వరరావు వి దేవయ్య గుడిమెట్ల కొండలు యం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ముక్కా. తరుణ్ శ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం

- తల్లి ముక్కా. వెంకటసుబ్బమ్మ ఉపాధ్యాయురాలు
- తండ్రి ముక్కా.సుబ్రహ్మణ్యం రెడ్డి వ్యాపారవేత్త చెల్లెలు సుష్మా రెడ్డి

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15:**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గఓబులవారిపల్లిమండలంపెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందుముక్కా వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక అన్నదానం జరిపించి ఎంతోమంది ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు

ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ముక్కా తరుణ్ శ్వర్ రెడ్డి వారికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

ఇలాగేఅన్నదానంజరిపించి దాతలు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి ఒక వారం రోజులు ముందుగా రిజిస్టర్ చేసుకొన వలసిందిగా జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా తెలిపారు

9703105755,7382868619,7893603901, 8501005384,9030068619,





# తహసీల్దార్ నీ కలిసి గోడు విన్నవించుకున్న రేషన్ డీలర్లు.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది 15**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోగల 16 రేషన్ డిపోలకు చెందిన రేషన్ డీలర్లు మండల తహసీల్దార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి,వారి యొక్క అభ్యర్థనలు తెలియజేసారు.ఈ సందర్భంగా రేషన్ డిపోలను ఆఫ్ లైన్ విధానం నుండి ఆన్ లైన్ విధానంలోకి మార్చిన విషయంలో మేము ఏకీభవిస్తున్నామని, అయితే ఎంఎల్ఎస్ పాయింట్ నుండి తూకం వేసి సరుకులు ఇవ్వడం లేదని,ఇదివరకు ఈ విషయమై ఉన్నంతధికారులను కలిసిన ఫలితం రాలేదని,అప్పుడు ఆఫ్ లైన్ విధానం కాబట్టి కార్డుదారులకు ఏదో విధంగా సర్దుబాటు చేసుకొని సరుకులు ఇచ్చేవాళ్ళమని,ఇప్పుడు ఆన్ లైన్ విధానంలో క్లోజింగ్ బేలన్స్ డీలర్లు భరించవలసి ఉంటుందని,మాకు వచ్చే కొంచెం కమిషన్ కూడా దీనికే వాడాల్సిన పరిస్థితి వచ్చిందని,అలాగే ఎంఎల్ఎస్ పోయిట్ నుండి 25వ తేదీలోగా బియ్యం,పంచధార ఇవ్వాలని, బియ్యం ఒకసారి, పంచధార ఒకసారి వస్తుందని,కనుక గౌరవ తహసీల్దార్ దృష్టి సారించి సమస్యల పరిష్కరానికై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.

# రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభమయ్యాయి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల నుండి భీమడోలు ప్రధాన రహదారి చిధ్రమైన నేపథ్యంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు బుధవారం రోడ్డు మరమ్మతు పనులు శరవేగంగా ప్రారంభించిన ఆర్ & బి అధికారులు ఎమ్మెల్యే కర్నూల్ లో ప్రధానమంత్రి సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూనే గోపాలపురం నియోజకవర్గంలో సమస్యలను కూడా అక్కడ నుండి అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఇక్కడ పరిస్థితులను కూడా ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నారు.

ఎమ్మెల్యే వెంటనే స్పందించినందుకు క్షేత్రానికి వచ్చే భక్తులు, వాహనదారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి గా పాంగి మత్స్య కొండ బాబు



**జనసముద్రం న్యూస్,అక్టోబర్ తేది 15**

అల్లూరిజిల్లాహుకుంపేట ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ హుకుంపేట మండల ఇంచార్జి గా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు నియమితులయ్యారు, మంగళవారం పాడేరు లో నిర్వహించిన జిల్లా కార్యసాల లో ఇంచార్జి బాధ్యతలు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య ప్రకటించారు,మత్స్య కొండ బాబు తో పాటు హుకుంపేట మండల సహకార బ్యాంకు డైరెక్టర్ వంతల గాసన్న, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్ని చిన్న తల్లి నీ సభ్యులు గా నియమించారు, ఈ సందర్భంగా ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక సుస్థిరత, దేశ బలోపేతం, చేతి వృత్తిదారులకు కలిగే భరోసా గురించి మండలంలోని కళాశాల, పాఠశాలలు, పంచాయతీ గ్రామాలలో మండల అధ్యక్షులు, మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం అవగాహనా కల్పించడం జరుగుతుంధని పేర్కొన్నారు,గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభం అయినా ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ నినాదం తో డిసెంబర్ 25 దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ గారి జయంతి వరకు కార్యక్రమం మండలం లో కొనసాగుతుందని అన్నారు,మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యాలని ఒక ప్రకటన లో కోరారు.

# నిర్భాగ్యుడిగా మారిన జనసేన ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్

**(జనసముద్రం న్యూస్,)( రాజుపాలెం ):**



రహదారిపై బ్యాంకు పక్కన కొన్ని సంవత్సరాల నుండి షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు, హఠాత్తుగా రోడ్డు విస్తరణలో తన షాపు తొలగించాలని అధికారులు సూచించడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయి నిర్భాగ్యుడిగా మారిపోయానని తన ఆవేదన వ్యక్తం చేశారు.

జనసేన పార్టీ కోసం, పార్టీ పుట్టిన కాడి నుండి క్రియాశీలకంగా పనిచేసినటువంటి కేదారి రమేష్ ను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పట్టించుకోవాలని, తనుకు న్యాయం చేయాలని, సహాయ సహకార అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో జిల్లెల రాజశేఖర్ ద్వారా పలకల పంపిణీ



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**

ఎంపీపీ ఎస్ లక్కిరెడ్డిపల్లి మెయిన్స్కూల్ నందు ఒకటి రెండు తరగతి విద్యార్థులకు రాయచోటి వీరభద్ర స్వామి ఆలయ ఈవో సహకారంతో జిల్లెల్ల రాజశేఖర్ ద్వారా పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రి నాయక్ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అమరావతి వేమిరెడ్డి సుబ్బారెడ్డి రాధా రాణి సువర్ణముఖి గ్రామస్తులు ముక్తియార్ అహమ్మద్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18 వ తేదీ నుండి చెకుముకి సైన్స్ సంబరాలు.

**గన్నవరం, నియోజకవర్గం-**
**ఇంచార్జ్ సురేష్( జనసముద్రం,న్యూస్):అక్టోర్15**




విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలిగితీయడానికి మరియు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి సంబరాలు తోడ్పడతాయని చెకుముకి జిల్లా కన్వీనర్ మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా సభ్యులు షేక్ ఇమామ్ తెలియజేశారు.

ఈనెల 18వ తేదీన పాఠశాల స్థాయిలోనూ, నవంబర్ 1వ తేదీన మండలస్థాయిలోనూ, నవంబర్ 23వ తేదీన జిల్లాస్థాయిలోను మరియు డిసెంబర్ 12, 13, 14 తేదీలలో రాష్ట్రస్థాయిలో ఈ సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదివే 8, 9 మరియు 10వ తరగతి విద్యార్థులు ఈ సైన్స్ సంబరాల్లో పాల్గొనడానికి అర్హులు.. గన్నవరం మరియు ఉంగుటూరు మండలాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సైన్స్ సంబరాలలో పాల్గొనాలని , మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ కూడా తమ తమ పాఠశాలలో ఈ చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించుటలో సహాయ పడాలని షేక్ ఇమామ్ కోరారు. ఇతర వివరాల కోసం 7799985786 నెంబర్కు సంప్రదించగలరు

# అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా - నేతలు, కార్యకర్తల శుభాకాంక్షల వెల్లువ, జిల్లా కార్యాలయం పసుపు వర్ణంతో ముస్తాబు



**అనంతపురం,జనసముద్రం న్యూస్. అక్టోబర్ 15:**

అనంతపురం జిల్లా టెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వెంకటశివుడు యాదవ్ గారి జన్మదిన వేడుకలు జిల్లా టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్టీ పసుపు రంగు బెలూన్లు, పూలతో అలంకరించబడిన కార్యాలయం ఉత్సాహవంతంగా కనిపించింది.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

అనంతరం టిడిపి నాయకులు వెంకటశివుడు యాదవ్ గారికి పూలగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆయన నాయకత్వం జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రధానంగా దోహదం చేస్తోందని పలువురు నాయకులు ప్రశంసించారు. ప్రజల సమస్యలనుఎప్పుడూముందుండిపరిష్కరించేనాయకుడిగా ఆయన పేరు సంపాదించారని పేర్కొన్నారు.

వెంకటశివుడు యాదవ్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్త తనకు ప్రేరణ అన్నారు. టిడిపి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే తన ప్రధాన ధ్యేయమని, పేదల అభ్యున్నతే తన లక్ష్యమని తెలిపారు.

# రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి.

**- రైతులకు భరోసానిస్తూ, రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యం.**
**- కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ**





**జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది 15**

మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్ పి ఓ)కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సబ్సిడీ చిరు వేరు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా రైతులకు వేరు శనగ విత్తనాలను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలాఈవిత్తనాలనుసబ్సిడీతోఅందిస్తున్నామన్నారు .ఒక్కొక్కరికి 100 కేజీ ల చొప్పున వేరుశెనగ విత్తనాలను ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.

ఈ పథకం కింద 100 శాతం సబ్సిడీతో, నేషనల్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద విత్తనాలు పంపిణీ చేయబడతాయి అని తెలిపారు.రైతులకు పంటల తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తోందని, వాటిని గ్రామస్థాయిలోప్రజలుపూర్తిగావినియోగించుకోవాలని సూచించారు.పంటల విస్తరణ, సమర్థవంతమైన సాగు పద్ధతులు, నీటి వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటుందని అన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేయబడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్,మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ జానీ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాస్ కృష్ణయ్య,సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సీత్యా నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి, ఎంపిడిఓ.డానియల్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య , మైత్రి. ఎఫ్ పి ఓ. డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి నుండి సాయుధ పోరాటం వరకు ప్రజల సేవ కోసం ప్రాణాలు కోల్పోయిన ఆర్ కె

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**




భారతీయ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పొలిట్‌బ్యూరో సభ్యుడు.మరణించే సమయంలో అతని తలపై 97 లక్షల రివార్డు ఉంది. ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ (ఎఓబిఎస్ జెడ్ సి కి )ఆర్కే ముఖ్య సలహాదారుగా ఉండేవారు. రామకృష్ణ అలియాస్ ఆర్కే అని సాధారణంగా పిలువబడే అక్కిరాజు హరగోపాల్ గారి జయంతి జ్ఞాపకం !

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఆర్కే, అసలు పేరు అక్కిరాజు హరగోపాల్,14 అక్టోబర్ 1958లో పల్నాడులోని తుమ్రుగోటి గ్రామంలో జన్మించారు. వారి తండ్రి గారు కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసేవారు.

ఆర్కే గ్రాడ్యుయేషన్ తర్వాత ఉపాధ్యాయుడిగా కొంత కాలం పనిచేశారు. 1978లో పూర్వపు పీపుల్స్ వార్ గ్రూప్ యొక్క విద్యార్థి విభాగం అయిన రాడికల్ స్టూడెంట్స్ యూనియన్‌లో చేరారు. 1986లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియ(మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ జిల్లా కమిటీ కార్యదర్శిగా గుంటూరు జిల్లాలో చురుకుగా పనిచేశారు. 2001లో, అతను పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. పీపుల్స్ వార్ మరియు మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ విలీనం తర్వాత హరగోపాల్ సి పి ఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడిగా మరియు ఆంధ్ర-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీకి ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు . 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మావోయిస్టుల తరపున శాంతి చర్చల మిషన్‌కు ఆయన నాయకత్వం వహించారు. 2018లో,ఆయన పొలిట్‌బ్యూరోకు పదోన్నతి పొందారు.

ఆర్కే వరంగల్ లోని ఎన్ఐటి ( గతంలో ఆర్ఇసి) నుండి బిటెక్9%శీ% పట్టభద్రులు. 1978 లో పీపుల్స్ వార్ గ్రూప్ (పిడబ్ల్యుజి) లో చేరిన తరువాత అజ్ఞాతంలోకి వెళ్ళారు. అతని వద్ద నుండి కోటి రూపాయలకు పైగా రివార్డు ఉండేది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిశా పోలీసులు మరియు ఎన్ఐఎ ప్రభుత్వాలు అతని కోసం గాలిస్తుండేవి.

1992లో, ఆర్కె పిడబ్ల్యుజి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయన ఆ సంస్థ దక్షిణ తెలంగాణ కమిటీ నాయకుడిగా కూడా పనిచేశారు. జనవరి 2000లో, ఆయన పిడబ్ల్యుజి 9వ మహాసభలో కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు.

తన మెకానికల్ ఇంజనీరింగ్ నేపథ్యం కారణంగా, ఆర్కె ఆయుధాలు, ఐఇడిలు, పేలుడు పదార్థాల తయారీలో మాస్టర్‌గా పేరు సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దులోని కటాఫ్ ప్రాంతంలో అతన్ని సాకేత్ అని పిలిచేవారు.

2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన విఫలమైన శాంతి చర్చలకు ఆయన నాయకత్వం వహించారు.

2004 అక్టోబర్ 11 రాత్రి ప్రకాశం జిల్లాలోని చిన్న ఆరుట్ల గ్రామంలో దట్టమైన నల్లమల అడవుల నుండి నాటకీయంగా బయటి ప్రపంచానికి కనిపించిన తర్వాత, అప్పటి సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ యొక్క ఎపి రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆర్‌కె, తన భుజంపై ఎకె-47 ధరించి, తన సహాయకులతో కలిసి యూనిఫామ్‌లలో స్వాగతం పలికారు. ఆర్‌కె మరియు అతని బృందం తమ ఆయుధాలను తమ సహచరులకు అప్పగించి, తరువాత అర్ధరాత్రి దాటిన తర్వాత గుంటూరు జిల్లాలోని గుత్తికొండ బెలూంలో జరిగిన ఆకట్టుకునే బహిరంగ సభలో ప్రసంగించారు. ఆ తర్వాత వారు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మంజీరా గెస్ట్ హౌస్‌లో బస చేయడానికి తెల్లవారుజామున హైదరాబాద్‌కు చేరుకున్నారు.

కేంద్ర కమిటీ సభ్యుడు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ అలియాస్ ఆర్‌కె, తుపాకీ పట్టుకున్న వ్యక్తిగత గార్డులు మరియు తోటి సహచరులతో కలిసి, సరిగ్గా 21 సంవత్సరాల క్రితం దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చలు జరిపిన తర్వాత, సరిగ్గా అక్టోబర్ 15 రోజున గ్రీన్‌ల్యాండ్స్‌లోని హై సెక్యూరిటీ మంజీరా గెస్ట్ హౌస్‌నుండిబయటకువెళ్లడంయాదృచ్ఛికం కావచ్చు.

2018లో అతను CPI (మావోయిస్టులు)లో సభ్యుడయ్యారు. అదే సంవత్సరం, ఆంధ్ర-ఒడిశా సరిహద్దులో ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ ప్రత్యేక దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో, అతని కుమారుడు మరియు భార్య 24 మందితో పాటు మరణించారు. అయితే, ఆర్ కె తప్పించుకోగలిగారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడిలో హరగోపాల్ ప్రధాన నిందితులలో ఒకరు. వారి కుమారుడు మున్నా అక్టోబర్ 2016లో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మల్కన్‌గిరి సమీపంలో చంపబడ్డాడు.

రామకృష్ణ గారు ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బీజాపూర్‌లోని దట్టమైన అడవులలో ఎక్కడో రహస్య జీవితాన్ని గడుపు తుండేవారు. నాలుగు దశాబ్దాల అండర్‌గ్రౌండ్ జీవితం తర్వాత, ఆయన 63 సంవత్సరాల వయసులో 14 అక్టోబర్ 2021న మూత్రపిండాల వైఫల్యం కారణంగా మరణించారు.

# మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. విప్ బిర్లా ఐలయ్య...





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కోనుగులు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




# బారసాల వేడుకలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15)జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన అరిగే శ్రీధర్ సోదరుడు అరిగే రాజు కుమారుడి బారసాల వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,కోలన్ నిఖిల్ రెడ్డి,సోమ శివ కుమార్,వర్మ,దేశం విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి:- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**
నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే గారి స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తదనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని.. మీకోసం మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని మరువకూడదన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు



**జగిత్యాల అక్టోబర్ 15 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య కార్యవర్గ సభ్యులు సహా అధ్యక్షులు ముజహిద్ ఖాన్,ఉపధ్యక్షులు విరయ్య, ప్రచార కార్యదర్శి రాజయ్య, టౌన్ ప్రెసిడెంట్ నజీర్, టౌన్ సెక్రటరీ నరేందర్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు -నివాళులర్పించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.15)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ అవుషాపూర్ గ్రామంలో భారత అణు శాస్త్రవేత్త మిస్సైల్ మాన్,మాజీ రాష్ట్రపతి,భారతరత్న డా.ఏపీజే అబ్దుల్ కలామ్ 94వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపి,బిజెపి కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి,అబ్దుల్ కలామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి,నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి,మహేష్,భానుయాదవ్,మదార్,హిమామ్, సలీమ్, ప్రవీణ్,రఘురాం రెడ్డి,సాయిలు మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.15)జనసముద్రం న్యూస్ :**
బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామ వాస్తవ్యులు ఏర్పుల నాగరాజు మాతృమూర్తి మాజీ సర్పంచ్ ఏర్పుల మంజుల అనారోగ్యంతో పరమపదించగా వారి భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు 25000/ రూపాయలు ఆర్థిక సహాయం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్15**
చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో జనసేనక్రియాశీల సభ్యుడు జుంజు నరసింహారావు ఆక్సిడెంట్ జరిగి అకాల మరణం పొందినాడు.
కావున వారి కుటుంబనికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీధరాల మధుబాబు ఆధ్వర్యంలో ప్రగడవరం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు 25000/బి రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలోప్రగడవరం గ్రామ అధ్యక్షులు కొసన చంద్రబాబు మరియు గ్రామ సెక్రెటరీ గరిగంటి సీతారామయ్య గ్రామ కార్యదర్సులు తోట దుర్గ ప్రసాద్ నల్లగొపు సూర్య చంద్రరావు తూము కృష్ణ మధ్యానపు వెంకన్నబాబు గ్రామ ప్రధాన కార్య దర్శి చిలక చెన్నారావు సినీయర్ నాయకులు నల్లగొపు లక్ష్మి నారాయణ మేనేని విజయ్ పిదపర్తి సతీష్ రెడ్డి పోతునూరు పాక్స్ చైర్ పర్సన్ సీతల గాంధీ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ నారపాము యేసుబాబు మాదాసు అజయ్ ఆకుల మధు పాల్గొన్నారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram